తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
19 మే 2026
సంపుటి 03
సంచిక 219
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com




డెస్క్, మే 18: ప్రపంచవ్యాప్తంగా నీటి సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఒకప్పుడు అపారంగా అందుబాటులో ఉండే సహజ వనరుగా భావించిన నీరు ఇప్పుడు భవిష్యత్తులో అత్యంత విలువైన వనరుగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ, వాతావరణ మార్పులు కలిసి నీటి వనరులపై తీవ్ర ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. దీంతో రాబోయే తరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉంటుందా అనే ప్రశ్న ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది.

దేశంలో ముఖ్యంగా భూగర్భ జలాల వినియోగం వేగంగా పెరుగుతోంది. వ్యవసాయం, తాగునీటి అవసరాలు, పరిశ్రమల కోసం అధికంగా బోర్లపై ఆధారపడటం వల్ల భూమిలోని నీటి మట్టాలు క్రమంగా తగ్గుతున్నాయి. అనేక ప్రాంతాల్లో

మిగతా 2వ పేజిలో..

## భారత్ బుల్లెట్ రైలు
# ఫస్ట్ లుక్ విడుదల

- ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ ప్రాజెక్టు పనులు శరవేగం
- దేశ తొలి బుల్లెట్ రైలుకు రూపురేఖలు సిద్ధం
- జపాన్ సాంకేతికతతో ఆధునిక రైలు వ్యవస్థ నిర్మాణం



న్యూఢిల్లీ, మే 18 భారతదేశపు తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను కేంద్ర రైల్వే శాఖ విడుదల చేసింది. ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వే మంత్రిత్వ శాఖ కార్యాలయం వద్ద బుల్లెట్ రైలు నమూనా చిత్రాన్ని ప్రదర్శించారు. అత్యాధునిక సాంకేతికతతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.మొత్తం ఐదు వందల ఎనిమిది కిలోమీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు జపాన్ సాంకేతికత, ఆర్థిక సహకారంతో రూపొందుతోంది. ఈ కారిడార్ గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతం గుండా ప్రయాణించనుంది. దేశ రవాణా రంగంలో ఇది చారిత్రాత్మక మార్పులకు నాంది పలుకుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ముంబయి, థానే, విరార్, బోయిసర్, వాపి, బిలిమోరా, సూరత్,

మిగతా 2వ పేజిలో..




# టీఆర్ఎస్ జెండా గద్దె నమూనా ఆవిష్కరణ


- రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో జెండా గద్దెల నిర్మాణం
- నెల రోజుల పాటు జెండా పండుగ నిర్వహణకు పిలుపు

పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, మే 18 తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతం, పార్టీ గుర్తింపును గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లే లక్ష్యంతో జెండా గద్దెల నిర్మాణంపై పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర సాధారణ మండలి సమావేశంలో పార్టీ జెండా గద్దె నమూనాను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో జెండా గద్దెలను నిర్మించనున్నట్లు

మిగతా 2వ పేజిలో..

## బండి భగీరథ్ పోక్సో
# కేసు దర్యాప్తు ముమ్మరం






- స్నేహితుల విచారణపై దృష్టి పెట్టిన పోలీసులు
- సాక్షుల వాంగ్మూలాలతో కీలక ఆధారాల సేకరణ
- భగీరథ్ కస్టడీ కోసం కోర్టును ఆశ్రయించే అవకాశం

హైదరాబాద్, మే 18బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. కేసుకు సంబంధించి ఘటన జరిగిన సమయంలో భగీరథ్‌తో కలిసి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్న అతని స్నేహితులను పోలీసులు విచారణకు పిలిపించారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదులో పేర్కొన్న

మిగతా 2వ పేజిలో..



## సరస్వతి అంత్య పుష్కరాలకు
# గవర్నర్‌కు ఆహ్వానం

- లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన కొండా సురేఖ
- మే 21 నుంచి జూన్ 1 వరకు పుష్కరాలు
- ఎండోమెంట్స్ అధికారులతో కలిసి మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్, మే 18 పర్యావరణ, అటవీ శాఖలతో పాటు దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండా సురేఖ సోమవారం లోక్ భవన్‌లో

మిగతా 2వ పేజిలో..

# నార్వే చేరుకున్న ప్రధాని మోదీ

- నలభై ఏళ్ల తర్వాత భారత ప్రధాని పర్యటన
- ఒస్లోలో ఘన స్వాగతం పలికిన ప్రధాని స్టోర్
- భారత్--నార్డిక్ సదస్సుపై ఆసక్తి



ఒస్లో, మే 18 : ప్రధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో భాగంగా సోమవారం ఒస్లో చేరుకున్నారు. విమానాశ్రయంలో నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. నార్వేలో భారత ప్రధానమంత్రి

మిగతా 2వ పేజిలో..

## కేరళ సీఎంగా వీడీ
# సతీశన్ ప్రమాణం స్వీకారం

- యూడీఎఫ్ ప్రభుత్వానికి శ్రీకారం
- ఇరవై మంది మంత్రులతో కొత్త మంత్రివర్గం కొలువు
- పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు



తిరువనంతపురం, మే 18 కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ సోమవారం తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.ప్రమాణ స్వీకార

మిగతా 2వ పేజిలో..

## పూజారుల వేతనాల
# పిల్‌పై నిరాకరణ

- విచారణకు సుప్రీంకోర్టు విముఖత
- ప్రభుత్వ ఆలయ సిబ్బంది వేతనాలపై పిటిషన్
- సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు సూచన

2వ పేజిలో..

## భవిష్యత్ తరాలకు నీరు ఉంటుందా?

➢ మొదటి పేజీ తరువాయి

వేసవి ప్రారంభం కాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద నగరాల వరకు నీటి కొరత సమస్య కనిపిస్తోంది. పెరుగుతున్న నగరీకరణ కూడా నీటి వనరులపై ప్రభావం చూపుతోంది. చెరువులు, కుంటలు, వాగులు ఆక్రమణలకు గురవుతుండటంతో సహజ నీటి నిల్వ వ్యవస్థ దెబ్బతింటోంది. ఒకప్పుడు వర్షపు నీరు భూమిలోకి చేరి భూగర్భ జలాలను పెంచేది. కానీ ఇప్పుడు కాంక్రీట్ నిర్మాణాలు పెరగడంతో నీరు నేరుగా కాలువల్లోకి వెళ్లిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది.మరోవైపు వాతావరణ మార్పులు నీటి సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. వర్షపాతం సరళిలో మార్పులు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుంటే మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర ఎండలు నమోదవుతున్నాయి. ఈ మార్పులు నీటి లభ్యతపై ప్రభావం చూపుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి సమస్యకు కేవలం ప్రభుత్వ చర్యలు మాత్రమే సరిపోవని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి సేకరణ, నీటి వృథాను తగ్గించడం, చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి చర్యల్లో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని చెబుతున్నారు.భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలంటే ఇప్పుడే ఆలోచించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రకృతి ఇచ్చిన ప్రతి నీటి బొట్టు విలువైనదే. దానిని సంరక్షించడం ప్రస్తుత తరాల బాధ్యతగా మారింది. లేకపోతే రాబోయే కాలంలో నీటి కోసం పెద్ద సవాళ్లు ఎదుర్కోవాల్సి వచ్చే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## టీఆర్ఎస్ జెండా గద్దె నమూనా ఆవిష్కరణ

➢ మొదటి పేజీ తరువాయి



ప్రకటించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పార్టీ భావజాలం, సిద్ధాంతాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలంటే పార్టీకి ప్రత్యేక గుర్తింపు అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ఒకే తరహా నమూనాలో జెండా గద్దెలు ఏర్పాటు చేస్తే పార్టీకి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ఒకే రూపకల్పన కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జెండా గద్దె నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక నమూనాను పార్టీ సిద్ధం చేసిందని తెలిపారు. మూడు అడుగుల ఎత్తు, రెండు అడుగుల వెడల్పుతో జెండా గద్దెలను నిర్మించాలని సూచించారు. బేస్ భాగం ఒక అడుగు ఎత్తుతో ఉండగా, పై భాగం రెండు అడుగుల ఎత్తుతో నిర్మించాలని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ఒకే కొలతలు పాటించాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. జెండా గద్దె రూపకల్పనలో రంగులకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు వివరించారు. బేస్ భాగానికి ఆకుపచ్చ రంగు ఉపయోగించాలని, పై భాగానికి పసుపు రంగు వినియోగించాలని సూచించారు. మధ్యలో నీలం రంగులో తెలంగాణ రాష్ట్ర పటాన్ని ఏర్పాటు చేయాలని, దాని మధ్యలో ఆంగ్ల అక్షరాల్లో టీఆర్ఎస్ అని రాయాలని పేర్కొన్నారు. అలాగే బేస్ భాగంలో తెలుగులో తెలంగాణ రక్షణ సేన అని స్పష్టంగా కనిపించేలా రాయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా జెండా గద్దెలు, పార్టీ జెండాలు అన్నీ ఒకే రంగు కోడ్ ప్రకారం ఉండాలని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన రంగులనే ఉపయోగించాలని, అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ఏకరూపత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పార్టీ గుర్తింపును బలోపేతం చేయడానికి ఇది కీలకమని చెప్పారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఈ నెల ఇరవై తేదీ నుంచి జూన్ ఇరవై వరకు నెల రోజుల పాటు జెండా పండుగ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ జెండా పండుగ ద్వారా తెలంగాణ రక్షణ సేన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండా గద్దె నమూనాను పరిశీలించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. సమావేశంలో పలువురు రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భారత్ బుల్లెట్ రైలు ఫస్ట్ లుక్ విడుదల

భరూచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి ప్రాంతాల్లో మొత్తం పన్నెండు స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన స్టేషన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేగం, భద్రత, సౌకర్యం పరంగా ఈ ప్రాజెక్టు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండనుంది. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎనిమిది స్టేషన్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని రైల్వే శాఖ వెల్లడించింది. ప్రధాన నదులపై నిర్మిస్తున్న వంతెనల పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. మహారాష్ట్రలో సముద్రపు అడుగున నిర్మిస్తున్న సొరంగం పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు ఇరవై ఒకటి కిలోమీటర్ల పొడవు గల ఈ సొరంగం ప్రాజెక్టులో కీలక భాగంగా నిలుస్తోంది.దేశంలో తొలి బుల్లెట్ రైలును ఈ ఏడాది సూరత్--బిలిమోరా మధ్య ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు రైల్వే శాఖ సంకేతాలు ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలతో దేశ రవాణా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కేవలం రైలు సేవలకే పరిమితం కాకుండా దేశ సాంకేతిక సామర్థ్యాన్ని పెంచడంలో కూడా కీలకంగా మారనుంది. బుల్లెట్ రైళ్ల నిర్మాణం, ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థలు, ట్రాక్ సాంకేతికత, ప్రాజెక్టు నిర్వహణ అంశాల్లో భారతదేశానికి కొత్త అనుభవం లభించనుంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్తులో హైస్పీడ్ రైళ్ల స్వదేశీ తయారీకి ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వ విస్తరణకు శ్రీకారం

జనగామ, మే 18  సమాజంలోని అవసరార్థులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ అధ్యక్షుడు సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం జనగామ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సభ్యుల నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ముఖ్యంగా రక్త అవసరాలు, అత్యవసర పరిస్థితులు, సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సేవలను మరింత విస్తరించాలంటే సభ్యుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు.సేవాభావం కలిగిన ప్రతి వయోజన మహిళ, పురుషుడు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు దర్యాప్తు ముమ్మరం

➢ మొదటి పేజీ తరువాయి

వివరాల ఆధారంగా పేట్‌బషీరాబాద్ పోలీసులు ఈ విచారణ చేపట్టారు. సోమవారం పలువురు యువకులను పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఘటన జరిగిన రోజు ఏం జరిగిందనే విషయాలపై పోలీసులు ఆరా తీశారు. సంఘటన జరిగిన తర్వాత రాజీ ప్రయత్నాలు జరిగాయా, ఎవరెవరు పాల్గొన్నారు, ఘటనకు ముందు తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశాలపై ప్రశ్నించినట్లు సమాచారం. అనంతరం వారి వాంగ్మూలాలను నమోదు చేసినట్లు తెలుస్తోంది.ఈ కేసులో దర్యాప్తు భాగంగా పోలీసులు ఆధారాల సేకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటికే భగీరథ్‌ను అరెస్టు చేసిన అనంతరం దాదాపు రెండు గంటల పాటు విచారించి అతడి వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కేసు నమోదైన తర్వాత ఎందుకు కనిపించలేదనే అంశంపై కూడా పోలీసులు ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ సందర్భంగా తన వద్ద ఉన్న కొన్ని ఆధారాలను భగీరథ్ సమర్పించినట్లు సమాచారం. తాను ఎలాంటి తప్పు చేయలేదని కూడా పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. మరోవైపు బాధితురాలి తల్లి ఫిర్యాదు, ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు వివిధ ప్రశ్నలు సంధించి వివరాలు సేకరించారు. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం, భగీరథ్ ఇచ్చిన వివరణలను పోలీసులు పరస్పరం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనంతరం భగీరథ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన పోలీసులు అతడిని చర్లపల్లి జైలుకు తరలించారు. ఇక పూర్తిస్థాయి విచారణ కోసం భగీరథ్‌ను కస్టడీకి తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో సాక్షుల వాంగ్మూలాలు కీలకంగా మారనున్నాయి.ఇప్పటికే బాధితురాలు, ఆమె తల్లి, భగీరథ్ వాంగ్మూలాలు నమోదు కాగా, సాక్షులు ఇచ్చే వివరాల ఆధారంగా కేసు దిశ మారే అవకాశాలు ఉన్నాయని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు మొయినాబాద్ ప్రాంతంలోని రెండు ఫామ్ హౌస్‌లు, నానక్‌రాంగూడలోని సర్వీస్ అపార్టుమెంట్‌ల నుంచి పోలీసులు పలు ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో మైనర్ బాలిక న్యాయమూర్తి ఎదుట ఇచ్చిన వాంగ్మూలాన్ని పోలీసులు అత్యంత కీలక ఆధారంగా పరిగణిస్తున్నారు. పోక్సో కేసుల్లో కోర్టు సమక్షంలో ఇచ్చే వాంగ్మూలం విచారణలో ప్రధాన పాత్ర పోషిస్తుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సాంకేతిక ఆధారాలు, సాక్షుల వివరాలు, వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలకు గవర్నర్‌కు ఆహ్వానం

➢ మొదటి పేజీ తరువాయి

గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న సరస్వతి అంత్య పుష్కరాలకు హాజరుకావాలని ఆమె గవర్నర్‌ను ఆహ్వానించారు. మే 21 నుంచి జూన్ 1, 2026 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా గవర్నర్‌కు అధికారిక ఆహ్వానం అందజేశారు. పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. మంత్రి కొండా సురేఖతో పాటు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, శాఖ కమిషనర్ హనుమంతరావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పుష్కరాల ప్రాధాన్యం, నిర్వహణ ఏర్పాట్లపై వారు గవర్నర్‌కు వివరించినట్లు సమాచారం. సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన వేడుకగా భావిస్తారని అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రత, రవాణా, తాగునీరు, వైద్య సేవలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. గవర్నర్‌తో జరిగిన ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగింది. పుష్కరాల విజయవంత నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు అభిప్రాయపడ్డారు.

## పూజారుల వేతనాల పిల్‌పై నిరాకరణ

న్యూఢిల్లీ, మే 18 దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సేవాదార్లు, ఇతర సిబ్బందికి ఏకరీతి వేతనాలు, సంక్షేమ ప్రణాళిక రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణకు నిరాకరించింది. ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ప్రభుత్వ ఆధీనంలోని ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, ఇతర సిబ్బంది వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించేందుకు జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌లో వేతనాల కోడ్--రెండు వేల పంతొమ్మిది చట్టం ప్రకారం పూజారులను ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలతో పాటు కార్మిక సంక్షేమ రక్షణలు, పెన్షన్, ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ఆలయ సిబ్బంది నామమాత్రపు గౌరవ వేతనాలతో జీవిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొందరు కేవలం దక్షిణలపైనే ఆధారపడుతున్నారని, వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల పరిపాలన, ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వాలు పూర్తి నియంత్రణ కలిగి ఉన్నప్పుడు ఉద్యోగ సంబంధం ఏర్పడుతుందని పిటిషనర్ వాదించారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక సంక్షేమ ప్రయోజనాలు కల్పించకపోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలని అభ్యర్థించారు. అయితే ఈ అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు స్వేచ్ఛనిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో పిటిషనర్ స్వయంగా ఉపసంహరించుకున్న కారణంగా వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## అగ్నికీలల్లో రైలు

దేశంలో వరుస రైలు ప్రమాదాలు
బీహార్‌లో ప్యాసింజర్ రైలు కోచ్‌లో భారీ అగ్నిప్రమాదం
కాలిపోయిన బోగి.. ప్రయాణికుల్లో తీవ్ర భయాందోళన
రైల్వే భద్రతపై దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళన

పాట్నా, మే 18  దేశవ్యాప్తంగా ఇటీవల రైళ్లలో వరుసగా అగ్నిప్రమాదాలు, ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మరోసారి బీహార్‌లో జరిగిన రైలు అగ్నిప్రమాదం కలకలం రేపింది. సోమవారం ఉదయం ససారం రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న ససారం--పాట్నా ఫాస్ట్ ప్యాసింజర్ రైలు కోచ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కొద్ది క్షణాల్లోనే మంటలు భారీగా వ్యాపించి కోచ్ మొత్తం అగ్నికి ఆహుతి కావడంతో స్టేషన్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం ప్రకారం ఉదయం ఆరు గంటల సమయంలో ససారం రైల్వే స్టేషన్ ఆరో నంబర్ ప్లాట్‌ఫారమ్‌పై రైలు నిలిచి ఉంది. సాధారణంగా ప్రయాణికులు తమ ప్రయాణాలకు సిద్ధమవుతుండగా అకస్మాత్తుగా ఒక కోచ్‌లో నుంచి పొగలు రావడం ప్రారంభమైంది. మొదట చిన్నగా కనిపించిన మంటలు క్రమంగా తీవ్రరూపం దాల్చి కోచ్ మొత్తం వ్యాపించాయి. మంటలు ఎగసిపడుతున్న దృశ్యాలు చూసిన ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు.ఘటన సమాచారం అందుకున్న రైల్వే భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అత్యవసరంగా అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలు మరిన్ని బోగీలకు వ్యాపించకుండా వెంటనే చర్యలు ప్రారంభించారు. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. కొంతసేపటి పాటు స్టేషన్ మొత్తం అప్రమత్త స్థితిలోకి వెళ్లింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చే సమయానికి కోచ్ పూర్తిగా కాలిపోయింది. అనంతరం ప్రమాదానికి గురైన బోగిని మిగిలిన రైలు నుంచి వేరు చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మిగిలిన బోగీలను పరిశీలించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తలతో మరింత పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణం స్వీకారం

➢ మొదటి పేజీ తరువాయి



కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు పలువురు జాతీయ నాయకులు పాల్గొన్నారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ తదితరులు కార్యక్రమానికి విచ్చేశారు. వీడీ సతీశన్‌తో పాటు మొత్తం ఇరవై మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో పద్నాలుగు మంది తొలిసారి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు, మిత్రపక్షాల ప్రతినిధులకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఈ మంత్రివర్గాన్ని రూపొందించినట్లు సమాచారం.

కొత్త ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చలకు దారితీసింది. ఎన్నికల ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి పదవికి పలువురు సీనియర్ నేతల పేర్లు వినిపించాయి. దాదాపు పదిరోజుల పాటు అంతర్గత చర్చలు, సంప్రదింపులు కొనసాగిన తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన వీడీ సతీశన్ రాజకీయాల్లో విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. కేరళ విద్యార్థి విభాగం ద్వారా ప్రజా జీవితంలోకి వచ్చిన ఆయన 2001 నుంచి పరావుర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేస్తూ ప్రభుత్వంపై బలమైన పోరాటం చేశారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం నూట నలభై స్థానాల్లో నూట రెండు స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సొంతం చేసుకుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో వీడీ సతీశన్ కీలక పాత్ర పోషించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నార్వే చేరుకున్న ప్రధాని మోదీ



పర్యటించడం నలభై సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషంగా మారింది. నార్వే పర్యటనపై ప్రధాని మోదీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. ఈ పర్యటన భారత్--నార్వే సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య స్నేహబంధాలు మరింత బలపడేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా నార్వే రాజు హరాల్డ్ ఐదవ, రాణి సోన్జాను ప్రధాని మోదీ కలవనున్నారు. అలాగే నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. పరస్పర సహకారం, వాణిజ్యం, అభివృద్ధి వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.రేపు జరగనున్న మూడో భారత్--నార్డిక్ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో నార్డిక్ దేశాల నాయకులతో భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. పలు కీలక అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్, నార్డిక్ దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఈ సదస్సు వేదికగా నిలవనుంది. ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ రంగాల్లో పరస్పర భాగస్వామ్యాన్ని మరింత పెంచే దిశగా చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. నార్వే పర్యటనతో అంతర్జాతీయ వేదికపై భారత్ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పర్యటనపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 19 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఎమ్మెల్యే కోరంకు బంద్ నోటీస్ అందజేసిన మెడికల్ అసోసియేషన్



**ఇల్లందు ప్రతినిధి మే18,( తరంగాలు):** సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనెల 20 వ తేదీన నిర్వహించే ఆల్ ఇండియా కెమిస్ట్ బంద్ నోటీసును ఇల్లందు కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సోమవారం ఉదయం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 (ఈ) ని , ఈ- ఫార్మసీ లకు సంబంధించిన జి ఎస్ ఆర్ 817 (ఈ) నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బందును నిర్వహిస్తున్నట్లు వివరించారు.. ఆన్లైన్ మందుల విక్రియాలను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తూరు రామారావు, జిల్లా ఈసీ నెంబర్ అంబోజు సారయ్య పాల్గొనగా,వీరి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు బోళ్ల సూర్యం లు ఉన్నారు.

## ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రకుకు బంద్ మెమోరండం అందజేత



**ఇల్లందు ప్రతినిధి మే18,( తరంగాలు ):** సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనెల 20 వ తేదీన నిర్వహించే ఆల్ ఇండియా కెమిస్ట్ బంద్ మెమోరండం నోటీసును ఇల్లందు కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 (ఈ) ని , ఈ- ఫార్మసీ లకు సంబంధించిన జి ఎస్ ఆర్ 817 (ఈ) నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బందును నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆన్లైన్ మందుల విక్రియాలను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు , కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తూరు రామారావు, పాల్గొనగా. వీరి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ జాఫర్, ఉన్నారు.

## పాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావుకు సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి, మే 18,(తరంగాలు):** మండలం లోని ఓబులాపురం గ్రామంలో జఫర్గడ్ పాక్స్ చైర్మన్ ను సన్మానించిన గ్రామపంచాయతీ పాలకవర్గంఈ కార్యక్రమానికిఅధ్యక్షత వహించిన స్థానిక సర్పంచ్ దొంతమల్ల సంతోష్ పలు అభివృద్ధి కార్యక్రమాలను పాలకవర్గంతో చర్చించి తీర్మానం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ అభివృద్ధి గ్రామ అభివృద్ధి పనుల పై సమీక్షించిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావుగ్రామ ప్రజలకు ఎల్లవేళలుసానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పథకాలను హరులైన గ్రామ ప్రజలకి అందేలా చూడాలని స్థానిక సర్పంచ్ దొంతమల్ల సంతోష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

- **చీకటాయిపాలెం ఐకెపి సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదు..**
- **టిఆర్ఎస్ నాయకులారా ఇకనైనా అసత్యపు ప్రచారాలు మానుకోండి..**
- **గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి, పొడకంటి సరస్వతి శేఖర్.**



**తొర్రూర్, మే18 తరంగాలు...** రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి,పొడకంటి సరస్వతి శేఖర్ లు అన్నారు. చీకటాయిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐకెపి సెంటర్ నిర్వహణపై చేస్తున్న అసత్యపు ఆరోపణలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ స్పందిస్తూ... సోమవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ.... గ్రామంలోని కొనుగోలు సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి లా ఆదేశానుసారం తొర్రూర్ మండలంలో మన గ్రామానికి అధికంగా లారీలు రావడం మూలంగా పదివేల బస్తాలు



కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించడం జరిగింది. మిల్లులోకి తరలించిన అన్ని బస్తాలలో ఏ ఒక్క రైతుకు కూడా కట్టింగ్ లేకుండా అన్లోడ్ జరిగిందని అన్నారు.రెండు రోజుల క్రితమే మరల పదివేల గన్ని బస్తాలు అందుబాటులోకి తేవడం జరిగింది. వీటిని కూడా సీరియల్ ప్రకారమే కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జికి సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా సీరియల్ ప్రకారమే కొంతమంది రైతులకు సర్పంచ్ తానే దగ్గరుండి ఏ గొడవలు లేకుండా గన్ని సంచులు ఇప్పియడం జరిగింది. కావాలనే టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని,ప్రతి విషయాన్ని పార్టీ పరంగా చూడకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బూరుగుల దస్తగిరి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో సెంటర్లలోకి ఒక్క లారీ కూడా రాలేని సందర్భంలో రైతుల సొంతంగా ట్రాక్టర్లు మాట్లాడుకుని మిల్లులోకి వెళ్తే, మిల్లర్లు ఒక ట్రాక్టర్ కి పది నుంచి 20 బస్తాలు కటింగ్ అవుతున్నాయని రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆరోజు కనీసం రైతుల పక్షంలో ఒక్క టిఆర్ఎస్ నాయకులు కూడా మాట్లాడలేదు కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి సెంటర్ కి ప్రభుత్వమే లారీలను పంపిస్తున్న, లారీలు రావట్లేదని అబద్ధపు మాటలు మాట్లాడడం, గన్ని బస్తాలు ఉన్న లేవని చెప్పడం రైతులు ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్నాల వేణు, వార్డు సభ్యులు వేల్పుగొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె దయాకర్, వేల్పుగొండ చిన్న వెంకన్న,తండు యాకయ్య,సింగం దామోదర్, వేల్పుగొండ ఉప్పలయ్య, కొండ లింగయ్య, రైతులు కొండ కొమురయ్య,కొండ శ్రీశైలం, బూర్గుల దేవదానం, జీడిగంటి సోమయ్య, వేల్పుగొండ వెంకట్నర్సు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి: కాంగ్రెస్ డిమాండ్

- **మహమూద్ పట్నం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం.. 'మోదీ హటావో - దేశ్ బచావో' అని పిలుపు**
- **మోదీ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని ఆర్థిక భారం**
- **నల్లధనం తెస్తామని దేశ ప్రజలను మరోసారి మోసం చేసిన బీజేపీ..**
- **ధ్వజమెత్తిన డీసీసీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి**



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 18, తరంగాలు:** కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మహమూద్ పట్నం సర్పంచ్ కట్ల ఎల్లయ్య, సప్పిడి గుట్ట సర్పంచ్ బానోత్ బద్రు, భూక్యారం తండా సర్పంచ్ జాటోత్ సోమీ, వీరితోపాటు డిసిసి అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ముందు నల్లధనాన్ని తీసుకువచ్చి పేద ప్రజలకు పంచుతానని చెప్పి అధికారంలోకి వచ్చిన మూడు పర్యాయాల తర్వాత కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు మోడీ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచకుండా ఎన్నికల తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని పెంచి మరొక్కసారి దేశ ప్రజలను మోసం చేసిన బిజెపి పార్టీ , పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. పెంచిన ధర భారంతో చిన్న చిన్న హోటల్లు నడిపించే మధ్యతరగతి వారిపై భారం పడి వాటిని మూసి వేస్తున్నారు.

ధరలు పెరగడం వలన నిత్యావసర ధరలు , రవాణా వ్యవస్థ పై, తీవ్ర ప్రభావం పెరిగి దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులపై ప్రభావాన్ని చూపిస్తున్నది. మోడీ హటావో దేశ్ కి బచావో అనే నిదానంతోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయాలను ప్రజలకు తెలియపరచాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమృత శ్రీనివాస్, తౌరియా తండా ఉపసర్పంచ్, ధరావత్ మహేందర్, పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల. యాకూబ్, జాటోత.రమేష్, మాజీ ఎంపిటిసి ముంజల శ్రీనివాస్, వెంకటాచారి, మందుల ముత్తయ్య, భాష మార్చు, కట్ల లచ్చమ్మ, బానోతు వీరు, తొగరి తిరుపతి, ఇస్లావత్ సంతోష్,సురేష్, కాంభోజి యాకయ్య, జాటోత్. రాము పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సర అడ్మిషన్ల కౌన్సిలింగ్ పూర్తి



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 18, తరంగాలు:** మహబూబాబాద్ రీజియన్ పరిధిలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు అడ్మిషన్ల కౌన్సిలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. సోమవారం మహబూబాబాద్ (యశోద గార్డెన్) నందలి టీజీ టీ డబ్ల్యూ ఆర్ జె సి (గర్ల్స్) కళాశాలలో ఈ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఇంటర్మీడియట్లో అందుబాటులో ఉన్న గ్రూపులు, ప్రవేశ విధానం, హాస్టల్ వసతులు, విద్యా ప్రమాణాలు మరియు భవిష్యత్ అవకాశాలపై పూర్తి వివరాలను అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ కౌన్సిలింగ్ మరియు సీట్ల వివరాలు: కౌన్సిలింగ్ ముగిసే సమయానికి వివిధ కళాశాలల్లో భర్తీ అయిన, మిగిలి ఉన్న సీట్ల వివరాలను రీజినల్ కో-ఆర్డినేటర్ ఆర్ సి ఓ శ్రీమతి పి. రత్న కుమారి గారు ఒక ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలియజేశారు: 1. టి జి టి డబ్ల్యూ ఆర్ జె సి గర్ల్స్ జూనియర్ కళాశాల (టి జి టి డబ్ల్యూ ఆర్ జె సి- గర్ల్స్ ), మహబూబాబాద్: మొత్తం అందుబాటులో ఉన్న సీట్లు: 80 భర్తీ అయిన సీట్లు: 73 మిగిలి ఉన్న ఖాళీలు: 07 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. 2. టి జి టి డబ్ల్యూ ఆర్ జె సి గర్ల్స్ జూనియర్ కళాశాల, కొత్తగూడ: మొత్తం అందుబాటులో ఉన్న సీట్లు: 120 భర్తీ అయిన సీట్లు: 88 మిగిలి ఉన్న ఖాళీలు: ఇంకా 32 సీట్లు ఖాళీగా ఉన్నాయి.3. టి జి టి డబ్ల్యూ ఆర్ జె సి జూనియర్ కళాశాల, కే.సముద్రం (ఆర్ట్స్ గ్రూప్):మొత్తం అందుబాటులో ఉన్న సీట్లు: 80 భర్తీ అయిన సీట్లు: 23 మిగిలి ఉన్న ఖాళీలు: ఇంకా 57 సీట్లు ఖాళీగా ఉన్నాయి.ఈ విధంగా అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.రీజినల్ కో-ఆర్డినేటర్ ఆర్ సి ఓ రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

- అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్‌తో కలిసి అర్జీలు స్వీకరించిన కలెక్టర్ స్నేహ శబరిష్.
- మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు.
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు.
- జిల్లా కలెక్టర్..

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 18, తరంగాలు:**
సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ మరియు జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, వారి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో నమోదైన ప్రతి అర్జీని ఆయా శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. ఎలాంటి జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించాలి. కేవలం నివేదికల కోసమే కాకుండా, బాధితుడికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలి. ఒకవేళ సమస్య తిరస్కరణకు గురైతే, దానికి గల స్పష్టమైన కారణాలను అర్జీదారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలి అని



అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మరియు సంక్షేమ శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ భూ సమస్యలు, ఇతర సామాజిక సమస్యలను పరిష్కరించాలి. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ధరణి సమస్యలు, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, భూ వివాదాలు మరియు స్థానిక సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేస్తూ, వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. మహబూబాబాద్ మండలం చొక్లాతండా కు చెందిన భూక్య సుందర్ నాయక్ చోక్లాతండ గ్రామపంచాయితీ మేఘ్యాతండ లో నీటి కొరత ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు వేరే చోటు నుండి నీరు తెచ్చుకోవడం ఇబ్బందులకు గురి అవుతున్నారని చొక్లా తండ గ్రామ పంచాయతీలో మరియు మేగ్యాతండ లో రెండు బోర్లు వేయించి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.బయ్యారం మండలం మిర్యాలపెంట గ్రామపంచాయతీ లోని పి.హెచ్.సి లో ఎం.బి.బి.ఎస్ డాక్టర్ ని నియామించాలని జిల్లా కేంద్రానికి మా గ్రామం దూరంగా ఉందని గ్రామ ప్రజలు వైద్యం విషయంలో చాల ఇబ్బందులు పడుతున్నారని మా గ్రామ పి.హెచ్.సి లో ఎం.బి.బి.ఎస్ డాక్టర్ ని నియామించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మెన్ వర్స ప్రకాష్ బయ్యారం మండలం లోని కొత్తపేట గ్రామపంచాయతీలో కొత్తపేట మరియు గంధంపల్లి రెవెన్యు గ్రామములో గల ప్రభుత్వ భూములను ఏజెన్సీ యాక్ట్ ప్రకారం గిరిజనేతరులు ప్రభుత్వ భూములు ఏవిధంగా అనుభవిస్తున్నారో వారికి అట్టి హక్కు ఏవిధంగా సంక్రమిచినదో తెలుపాలని, కొత్తపేట మరియు గంధంపల్లి రెవెన్యు గ్రామములలో గల ప్రభుత్వ భూములను సర్వే చేపించి ఈ యొక్క భూములను ప్రభుత్వ పరిధిలోని తీసుకోవలసిందిగా కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 132 దరఖాస్తులు వచ్చాయి, ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులను డబ్బులు వసూలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, గత రెండు మూడు రోజుల నుండి రికార్డు స్థాయిలలో కొనుగోలు తరలింపు జరుగుతుందని మరింత అంకితభావంతో పనిచేసే రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈరోజు నుండి ప్రారంభమైన యువజన క్రీడా దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం ఏర్పాటుచేసిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

- మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాలి
- ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే వైద్యం అందించాలి
- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ అర్బీ, మే 18,తరంగాలు :**
ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతం చేసే విషయమై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో నిర్వహించిన మాక్ డ్రిల్ నమూనా విన్యాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై వివిధ జిల్లాలలో సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధతకు ఎంపిక కాగా, ఈ నమూనా కార్యక్రమాన్ని పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాస్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించడం జరిగింది. నమూనా విన్యాసాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత కంపెనీ తక్షణమే స్పందించాలని, ఫైర్, వాటర్, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు నిర్దేశించిన సమయంలో అప్రమత్తం కావాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ వారిని వారు కాపాడుకుంటూనే ,తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందనతో పాటు, పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం, తద్వారా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు నమూనా విన్యాసాలు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులను ఏ విధంగా సంరక్షించుకోవాలో తెలుస్తుందని చెప్పారు. ఇలాంటి విన్యాసాల వల్ల



ప్రమాదాలు సంభవించినప్పుడు చనిపోయేవారి సంఖ్యను పూర్తిగా తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్సలను అందించవచ్చని, తద్వారా సంఘటన సంభవించినప్పుడు ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు హైదరాబాద్ నుండి కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో పరిశీలించారు.





## ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు..!



**మే. 18, తరంగాలు:**
ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థలు , ఇతర ఆర్థిక సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీచేసింది. ఖర్చులను భారీగా తగ్గించుకోవాలని సోమవారం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు చర్యల్లో భాగంగా ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు విధించడంతోపాటు దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని స్పష్టంచేసింది. ఈ కొత్త నిబంధనలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి దిగ్గజ సంస్థలతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులకు వర్తించనున్నాయి. కేంద్ర ఆర్థిక సేవల విభాగం తాజా ఉత్తర్వులు జారీచేసింది. అత్యవసరమైతే తప్ప అన్ని రకాల సమావేశాలు, సమీక్షలు, సంప్రదింపులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే నిర్వహించాలని కేంద్రం సూచించింది. సంస్థల చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల (సీఈఓ) విదేశీ ప్రయాణాల్లో పరిమితి పాటించాలని తెలిపింది. సాధ్యమైనంత వరకు విదేశీ సమావేశాలకు వర్చువల్‌గానే హాజరుకావాలని పేర్కొన్నది. వీటితోపాటు ప్రధాన కార్యాలయాలు, బ్రాంచ్ ఆఫీసుల్లో ప్రస్తుతం అద్దెకు వాడుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో వీలైనంత వరకు ఎలక్ట్రిక్ కార్లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతలవల్ల ఏర్పడే ఆర్థిక ప్రభావాలను తట్టుకునేందుకు ఖర్చులను తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని ప్రధానమంత్రి మోదీ గతవారం పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో సుదీర్ఘకాలంగా సాగుతున్న ఉద్రిక్తతలవల్ల దేశ ఆర్థికవృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే భారత కరెన్సీ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ ఉద్యోగులకు వారానికి రెండు రోజులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' సౌకర్యాన్ని కూడా కల్పించాయి.

## దేశంలో చమురు కొరత లేదు..

- రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయి: కేంద్రం

**మే. 18, తరంగాలు:**



భారత్‌లో కేవలం తొమ్మిదిన్నర రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. దేశంలో చమురు కొరత అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, వీటిని ప్రజలెవరూ నమ్మవద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పష్టం చేసింది. అమెరికా మినహాయింపు గడువు ముగిసినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. 'రష్యా చమురుపై అమెరికా ఆంక్షల సమయంలో కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలు సడలించినపుడూ కొనుగోళ్లు చేశాం. ఇకపై కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురును ఏ దేశం నుంచి కొనాలనే నిర్ణయం పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు ఉన్నా, లేకపోయినా మన కొనుగోళ్లు కొనసాగుతాయి' అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ స్పష్టం చేశారు సరఫరా లోటు లేకుండా దేశ అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సుజాత శర్మ తెలిపారు. ప్రస్తుతం దేశంలో ముడి చమురు కొరత లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రష్యా చమురుపై ఆమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆ గడువు మే 17వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం స్పష్టతనిచ్చింది.

## రికార్డు కనిష్ఠానికి రూపాయి విలువ.. కారణాలు ఇవే..!



**మే 18, తరంగాలు :**
రూపాయి విలువ సోమవారం జీవనకాల కనిష్ఠ స్థాయికి పడి పోయింది. అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.2 శాతం క్షీణించి 96.20 వద్ద ఆల్ టైమ్ లోయర్ స్థాయికి చేరింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీయడం రూపాయి విలువపై ప్రభావం చూపింది. దాంతో భారీ పతనం నమోదైంది. అమెరికన్ డాలర్‌తో పోల్చితే గత శుక్రవారం తొలిసారిగా రూ.96 మార్కును దాటిన రూపాయి, సోమవారం మరింత బలహీనపడింది. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. యూఏఈలోని ఓ అణు విద్యుత్ కేంద్రంపై దాడి జరిగిందన్న వార్తల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 111 డాలర్లకు పెరిగింది. దీనికి తోడు ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలకు దిగవచ్చన్న సంకేతాలు కూడా ఆందోళనలను పెంచుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో డాలర్‌కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. రూపాయి రికార్డు స్థాయి పతనం దేశ స్థూల ఆర్థిక దృక్పథంపై ఆందోళనలను తీవ్రతరం చేస్తోంది. ఈ బలహీన సెంటిమెంట్ స్టాక్ మార్కెట్లపైనా ప్రభావం చూపింది. సోమవారం సెన్సెక్స్ 808 పాయింట్లు, నిఫ్టీ 247 పాయింట్ల నష్టంతో ప్రారంభమయ్యాయి. మరోవైపు, రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం, ఆర్బీఐ చర్యలు చేపట్టాయి. వెండి దిగుమతులపై ఆంక్షలు విధించడంతో పాటు, కరెన్సీ మార్కెట్లలో ఆర్బీఐ జోక్యం చేసుకుంటోంది. ఈ వారమంతా రూపాయిపై ఒత్తిడి కొనసాగవచ్చని ట్రేడర్లు అంచనా వేస్తున్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు

# బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించాలి





- హన్మకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్ లతో కలసి అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహణ

**హనుమకొండ ప్రతినిధి , మే 18, తరంగాలు** : బక్రీద్ పండుగను శాంతియుతంగా, పరస్పర గౌరవ భావాలతో నిర్వహించేందుకు సహకరించాలని వరంగల్ సిటీ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు.సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఐడీఓసీలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, తో కలిసి అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పండుగ సందర్భంగా చేపట్టాల్సిన శాంతిభద్రతల చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, ఈద్గాల వద్ద సౌకర్యాల ఏర్పాటుపై వారు సమీక్ష నిర్వహించారు.

మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఈద్గాల పరిసరాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్, హనుమకొండ నగరాల్లో ప్రతి పండుగను ప్రజలు సామరస్యంతో జరుపుకుంటారని, అదే స్ఫూర్తితో బక్రీద్ పండుగను కూడా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి మతానికి సంబంధించిన భావోద్వేగాలను గౌరవించడం పోలీసు శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా పరస్పర సహకారంతో పండుగను నిర్వహించాలని కోరారు.జంతువులకు పశుసంవర్ధక శాఖ ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పశువుల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా పరిశుభ్రత పాటించాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే సందేశాలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా బలికి ఉపయోగించే పశువులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. ఎవరైనా మనోభావాలు దెబ్బతినకుండా పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బల్దియా ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా, డీసీపీలు అంకిత్ కుమార్, ధారా కవిత, అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, ఏసీపీలు, ఆర్డీవోలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, శాంతి కమిటీ అధ్యక్షులు డాక్టర్ అనిస్ సిద్ధిక్వి, సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు
- పెండింగ్ లేకుండా అర్జీల పరిష్కారానికి ఆదేశాలు
- సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి



**జనగామ, మే 18** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించి పరిశీలించారు ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను కలెక్టర్ నేరుగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు కేటాయించారు. ప్రజా సమస్యలను సకాలంలో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజల్లో ప్రభుత్వ సేవలపై విశ్వాసం పెంచేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజావాణి వ్యవస్థ ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ముఖ్య వేదికగా పనిచేస్తోందని, అందువల్ల అధికారులు ప్రజల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రంగారావు, జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రణాళికాధికారి చిన కోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' డే కేర్ సెంటర్ ప్రారంభం

- వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రత్యేక చర్యలు
- వయోవృద్ధుల అనుభవాలు యువతకు మార్గదర్శకం
- సీనియర్ సిటిజన్ల కోసం పలు సౌకర్యాల ఏర్పాటు



**జనగామ, మే 18** వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 'ప్రణామ్' మల్టీ సర్వీస్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ సౌజన్యంతో, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వయోవృద్ధుల ఆదరణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ చర్యలు అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే ఈ డే కేర్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధులు సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవాలు, జ్ఞానం యువతరం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డే కేర్ సెంటర్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ అభినందించారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కేంద్రంలో వారికి సమయాన్ని ఆనందంగా గడిపేలా పలు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కేంద్రంలో వయోవృద్ధులు చదువుకునేందుకు వార్తాపత్రికలు, వార్తలు వీక్షించేందుకు టెలివిజన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఆటలతో పాటు సామాజికంగా కలిసిమెలిసి ఉండేందుకు అనువైన వాతావరణం కల్పించినట్లు వెల్లడించారు. నూతన భవనంలో ఈ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని సౌకర్యాల కోసం తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకుని ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి డే కేర్ సెంటర్ పని విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రకృతి విపత్తులపై అప్రమత్తత

- వరంగల్‌లో ఉత్కంఠ రేపిన రెడ్ అలెర్ట్ మాక్ డ్రిల్
- చెరువులో చిక్కుకున్న వారిని క్షణాల్లో రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- ప్రత్యక్ష విపత్తును తలపించిన సహాయక చర్యలు
- సహాయక చర్యలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి , మే 18, తరంగాలు** : వరంగల్ నగరంలో సోమవారం నిర్వహించిన ప్రకృతి విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ ప్రజల్లో ఉత్కంఠ రేపింది.నిజంగా వరద విపత్తు సంభవించినట్టే అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు కళ్లకు కట్టినట్లు కనిపించాయి.మధ్య కోట గుండు చెరువు ప్రాంతంలోని యాదవవాడలో రెడ్ అలెర్ట్ ప్రకటించడంతో ఒక్కసారిగా అప్రమత్తమైన అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది.ఈ ప్రక్రియవంత ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు జరిగింది.ఈ కార్యక్రమం వలన ప్రజలలో మంచి అవగాహన కలిగించుటకు ఈ మాక్ డ్రిల్ ఎంతగానో ఉపయోగపడిందని ప్రజలకు బరోసా కల్పించడం జరిగింది.ఈ మాక్ డ్రిల్ లోవాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో చేపట్టిన ఈ మాక్ డ్రిల్‌లో పోలీస్, రెవెన్యూ, ఫైర్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేశాయి.ప్రమాద సమయంలో క్షణం ఆలస్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందనే పరిస్థితిని ప్రత్యక్షంగా ప్రజలకు చూపించడం లో ప్రజల్లో అవేర్నెస్ కల్పించడం జరిగింది.వరంగల్ ఏకశిలా పార్కు చెరువులో ఇద్దరు వ్యక్తులు నీటిలో కొట్టుకుపోతుండగా, మరో ఇద్దరు చెరువు మధ్యలోని బండరాళ్లపై ప్రాణభయంతో సహాయం కోసం అరుస్తున్న దృశ్యాలు అక్కడ ఉన్న వారిని కలచివేశాయి.సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన బోట్లతో చెరువులోకి దూసుకెళ్లి, ఉధృత నీటిని చీల్చుకుంటూ బాధితులను రక్షించాయి.

ఈ దృశ్యాలు చూస్తున్న ప్రజలు కాసేపు ఇది మాక్ డ్రిల్ అన్న విషయాన్నే మరిచిపోయారు.అదే సమయంలో వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న గొర్రెలు, ఆవులను కూడా ప్రత్యేక బృందాలు సాహసోపేతంగా రక్షించుటలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల తీరు ను ప్రజలు అభినందించారు. నీటిలో నుంచి బయటకు తీసిన పశువులను వెంటనే పశు వైద్య సిబ్బంది చికిత్స కోసం తరలించారు.రక్షించిన బాధితుల్లో ఒకరు అపస్మారక స్థితిలో ఉన్నట్లు చూపించగా, వైద్య సిబ్బంది అక్కడికక్కడే సీపీఆర్ నిర్వహించి ప్రాణాలు కాపాడే విధానాన్ని ప్రదర్శించారు. అనంతరం 108 అంబులెన్స్‌లో బాధితుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం ద్వారా అత్యవసర వైద్య సేవల స్పందనను చూపించారు.ప్రమాదం సంభవించినప్పుడు శాఖల మధ్య సమన్వయం, ప్రజల తరలింపు, సహాయక చర్యలు ఎలా ఉండాలనే అంశాలను ఈ మాక్ డ్రిల్ ద్వారా స్పష్టంగా ప్రజలు గమనించారు. వరద బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి భోజన ప్యాకెట్లు తాగునీటిని అందించారు. కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, విపత్తుల సమయంలో ప్రతి నిమిషం కీలకమని, అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ మాక్ డ్రిల్ స్థానిక ప్రజలు, విద్యార్థులు, అధికారులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యక్ష విపత్తు జరిగినట్టే కనిపించిన ఈ విన్యాసాలు ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే విషయంపై స్పష్టత కల్పించాయి.అడెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారి మౌలిక సదుపాయాలు ఆరోగ్య క్యాంప్ లు ఏర్పాటు చేసిన తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఎంహెచ్‌వో సాంబశివరావుతో,అగ్నిమాపక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు లతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జనగణనలో సమగ్ర వివరాలను నమోదు చేయాలి







- ప్రతి కుటుంబ వాస్తవ వివరాలను నమోదుచేయాలి
- జనగణన డేటా అద్దంలా ఉండాలి

రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ,వరంగల్ జిల్లాల్లో జనగణన పురోగతి పై కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు, డిఆర్వో లు, ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి

**హనుమకొండ ప్రతినిధి, మే 18,తరంగాలు** : జనగణనలో ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలు , కుటుంబ వాస్తవ పరిస్థితులను ఎన్యుమరేటర్లు నమోదు చేసే విధంగా చేయాలని రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి అధికారులకు సూచించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ,వరంగల్ జిల్లాలో చేపట్టిన జనగణన పురోగతిపై జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు ఎన్.రవి, వై.వి. గణేష్,, సంధ్యారాణి, డిఆర్ఓలు, ఆర్డీవోలు, తహసిల్దార్లు , ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించి మండలాల వారిగా జనగణనకు సంబంధించిన పురోగతిని చార్జ్ అధికారులుగా ఉన్న తహసిల్దార్లను రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామం, మండలం, మున్సిపాలిటీ, పట్టణాల్లో ప్రభుత్వ పాలసీలు, అభివృద్ధి పథకాలు రావాలంటే జనగణన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం వివరాలు ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. జనగణన ప్రతి 10 సంవత్సరాలకు పెద్ద ఎత్తున చేస్తుంటారని, ఒక్కసారి చేసే జనగణన 10 సంవత్సరాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాలసీలు జనగణన పైనే ఆధారపడి ఉంటాయని అన్నారు. పది సంవత్సరాలకు ఉపయోగపడే జనగణన 50-60 ఏళ్ల పాటు ప్రభావం చూపిస్తుందన్నారు. కాబట్టి జన గణన కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా జనగణనను పూర్తి చేయాలన్నారు. జనగణన ప్రాముఖ్యతను అధికారులు పరిగణనలోకి తీసుకొని డేటాను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వాలు ఏ పాలసీ తీసుకురావాలన్నా జనగణన డేటా అనేది ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎలాంటి డీలిమిటేషన్ జరగాలన్నా, రిజర్వేషన్లు కావాలన్నా జనగణన డేటా అనేది చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాష్ట్ర, దేశ అభివృద్ధికి తప్పనిసరిగా జన గణన డేటా అవసరమన్నారు. జనగణన ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నది కాబట్టి అధికారులు జన గణన చేపట్టేటప్పుడు సమగ్ర వివరాలు నమోదు చేయాలన్నారు. 16 సంవత్సరాల తర్వాత చేపడుతున్న జనగణన కాబట్టి గ్రామాలు, పట్టణాల్లో జనాభాతో పాటు నివాస గృహాల సంఖ్య పెరిగిందని, చాలా మార్పులు వచ్చాయన్నారు. సెన్సెస్ ను మదర్ ఆఫ్ ఆల్ సర్వేస్ అంటారని పేర్కొన్నారు. జన గణనలో సమగ్ర వివరాలు నమోదు చేయబడతాయన్నారు. జనగణనలో డేటా నమోదు అద్దంలా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో నిజమైన పరిస్థితులను, వాస్తవ సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ప్రజల వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకే జనగణన అని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, మౌలిక వసతులు, తదితర వివరాలు జనగణనలలో నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటి వివరాలను తప్పనిసరిగా జనగణనలో నమోదు చేయాలన్నారు. జనగణన చేపట్టే ప్రాంతంలో వంద శాతం డేటాను సేకరించాలని సూచించారు. వాస్తవ డేటా నమోదు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జూన్ 19 ఆఖరి గడువు అని పేర్కొన్నారు. ఫేజ్ -1, ఫేజ్ -2లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు డేటా కలెక్ట్ చేస్తారని అన్నారు. బ్లాక్ ల వారీగా డేటా నమోదుకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని తెలియజేశారు. హెచ్ ఎల్ బి (హౌస్ లిస్టింగ్ బ్లాక్) ల వారిగా జనగణన కోసం ఇప్పటికే మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. అధికారులకు విధినిర్వహణలో ఎన్ని పనులు ఉన్నా జనగణన సమర్థవంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. జనగణన డేటా సేకరణ గతంలో మాన్యువల్ గా చేసేవారని, నేడు నూతన టెక్నాలజీని అనుసరించి ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేయడం ద్వారా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. హెచ్ ఎల్ బి మానిటరింగ్ అనేది ఎంతో ముఖ్యమన్నారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. జనగణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు అత్యవసరంగా వైద్య కారణాల వల్ల సెలవులో వెళితే వారి స్థానంలో రిజర్వ్ లో ఉన్న వారిని కేటాయించాలన్నారు. రిజర్వ్ లో ఉన్న ఎన్యుమరేటర్లకు కూడా జన గణనకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కంటే అర్బన్ ప్రాంతంలో జనగణన చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ ఒక్కటి మిస్ కాకుండా ప్రతి ఇంటి వివరాలు నమోదు చేయాలన్నారు. జనగణన ఎంతో ప్రాముఖ్యత ఉన్నది కాబట్టి వేగవంతం చేయాలన్నారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల వారీగా చార్జ్ అధికారులు( తహసిల్దార్లు ) పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు క్వాలిటీ డేటాను నమోదు చేయాలన్నారు. హెచ్ఎల్బి ల వారీగా సేకరించిన డేటాను చార్జ్ అధికారులు పరిశీలించాలన్నారు. పోర్టల్ లో నమోదు చేసిన వివరాలు సరిగ్గా ఉన్నాయా లేదా అనేది మానిటరింగ్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొదటిసారిగా జరుగుతున్న జనగణన అని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న తొలి జనగణనలో పాల్గొంటున్నామని, కాబట్టి డేటా సమగ్రంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 14 మండలాలు ఉన్నాయని, ఇందులో 2 మండలాలు పూర్తిగా అర్బన్ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. ఎన్యుమారేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. జన గణనకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ ఎల్ బి ల వారిగా జనగణన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అన్ని మండలాల్లో జనగణన ప్రక్రియ వేగవంతంగా సాగుతుందన్నారు. పరకాల మున్సిపాలిటీ, హనుమకొండ జిల్లా పరిధిలోకి వచ్చే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జనగణన ప్రక్రియలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, హెచ్ ఎల్ బి ల సంఖ్య వివరాలు, జనగణన ప్రక్రియ పురోగతి ని తెలియజేశారు. సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లాలో చేపట్టిన జనగణన ప్రక్రియ, ఎన్యుమరేటర్ల సంఖ్య, జనగణన పురోగతి గురించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గణాంక అధికారి రామ్ దయాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు రెండు జిల్లాలకు సంబంధించిన ఆయా మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.




# పేదలకు అండగా నిలవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం




**వరంగల్ ప్రతినిధి, మే 18,తరంగాలు**

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు మిస్సహాయులకు అండగా నిలవడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ముఖ్య లక్షమని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోగ్రామ పంచాయతీ సిబ్బంది చిర్ర సాయమ్మ భర్త చిర్ర సాయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ తాటికాయల కేతమ్మ,పార్టీ ముఖ్య నాయకులు పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఐత కొమురయ్య,లింగాల శ్రీనివాస్, సుధీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సైలెంట్ గాకిల్ చేయండి



పట్టుమని పాతికేండ్లు నిండకుండానే చాలామంది బీపీలు పెంచుకుంటున్నారు. మన అలవాట్లే బీపీ పెరగడానికి కారణమవుతున్నాయి. హై బ్లడ్ప్రెషర్ అంటే హైపర్ టెన్షన్. దీనిని చాలా మంది సైలెంట్ కిల్లర్ అంటారు. ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే నెమ్మదిగా వస్తుంది. కానీ, గుండె, మెదడు, కిడ్నీలు, రక్తనాళాలపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 140 కోట్ల మందికి బీపీ ఉంది. అందులో చాలామందికి తమకు బీపీ ఉందని కూడా తెలియదు. మరి ఈ సైలెంట్ కిల్లర్ ఏ విధంగా మనలో చేరుతుంది, దాన్ని ఎలా నివారించాలో తెలుసుకుందాం..

కూర్చొని పనిచేయడం: ఈ రోజుల్లో చాలామంది బిజీ లైఫ్ లీడ్ చేస్తూ శారీరక శ్రమకి దూరం అవుతున్నారు. డెస్క్ ఉద్యోగాల వల్ల.. ఎక్కువ సమయం కూర్చొనే ఉంటున్నారు. ఇది బీపీ పెరగడానికి కారణమవుతుంది. రోజంతా డెస్ దగ్గర కూర్చోవడం, శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల గుండె బలహీనమవుతుంది. రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ రీసెర్చ్ ప్రకారం... వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, పొగ తాగడం, ఎకువ మద్యం సేవించడం ఇవన్నీ బీపీని పెంచేవే.

తినే ఆహారం: బీపీ పెరగడంలో తినే ఆహారం కూడా చాలా ప్రభావం చూపుతుంది. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ప్యాకెట్ స్నాక్స్ వంటి పదార్థాల్లో ఉప్పు అధికంగా ఉంటుంది. ఎకువ ఉప్పు వల్ల శరీరంలో నీరు నిల్వ అవుతుంది. దాంతో గుండె ఎకువ పని చేయాల్సి వస్తుంది. అదే సమయంలో పండ్లు, కూరగాయలు తకువ మోతాదులో తీసుకోవడం వల్ల బీపీ నియంత్రణ కష్టతరమవుతుంది.అధిక ఒత్తిడి: ఎప్పుడూ స్ట్రెస్ ఫీలవడం, నిద్రలేమితనం, కంప్యూటర్-ఫోన్ స్క్రీన్‌కు అతుక్కుపోవడం. ఇవన్నీ హార్మోన్ల మార్పులకు దారితీసి తాతాలికంగా బీపీని పెంచుతాయి. ఆ తర్వాత అది స్థిరంగా మారే ప్రమాదం ఉంది.

**హెచ్చరికలివే..**

చాలామందికి బీపీ ఉన్నా మొదట్లో ఎలాంటి లక్షణాలు కనిపించవు. అందుకే రెగ్యులర్‌గా చెక్ చేయడం చాలా అవసరం. అయితే బీపీ చాలా ఎకువగా పెరిగితే కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఉదయాన్నే తలనొప్పి రావడం, తల తిరగడం లేదా చూపు మసకబారడం, ఛాతీలో అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, ముకు నుంచి రక్తస్రావం, గుండె కొట్టుకునే వేగంలో మార్పు రావడం ఇవన్నీ కనిపిస్తాయి.

ఇలా చేయండి..నిత్య వ్యాయామం, ఉప్పు తగ్గించడం, బరువు నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, కంటి నిండా నిద్రపోవడం.. ఇవన్నీ బీపీని నియంత్రిస్తాయి. ఎకువ ఒత్తిడికి గురయ్యేవారు రెగ్యులర్‌గా బీపీ చెక్ చేయించుకోవాలి. బీపీని నిర్లక్ష్యం చేయకుండా జీవనశైలిని మార్చుకుంటూనే, వైద్యుణ్ని రెగ్యులర్‌గా సంప్రదించడం అవసరం.

# కుమార్ భౌతికదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, మే 18,తరంగాలు** : కుమార్ భౌతికదేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు లింగరాజు తమ్ముడు కుమార్ ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి కుమార్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



అబ్బిడి రాజిరెడ్డి, సర్పంచ్ అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ కుమార్‌తో పాటు మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



TARANGALU DAILY NEWS
మంగళవారం, 19 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# పెద్దికి సెన్సార్ క్లియరెన్స్

### 3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం

రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9 నిమిషాల






(189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.

## కాఫీకప్పులో తుఫాన్

### కురుప్పులో విజయ్ అంటూ..ప్రచారం



సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు. పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

## కొరటాల, బాలయ్య కాంబో

### ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్





టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకీమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. దేవర తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ విషయంలో ఆయన చాలా సమయం తీసుకుని కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. బాలయ్య ఇప్పటికే వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉండగా, కొరటాల శివతో మొదటిసారి జతకట్టడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## టాక్సిక్ విడుదలలో మరింత జాప్యం

- కారణాలను వెల్లడించిన హీరో యశ్




యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్'. దీని విడుదల కోసం అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని రిలీజ్ విషయంలో హాలీవుడ్ తరహా ప్రణాళికలు ఫాలో అవుతున్నట్లు చెప్పారు. అది ఇక్కడి వాళ్లకు నచ్చకపోవచ్చని కానీ, తాను ఏం చేసినా అభిమానుల కోసమేనని అన్నారు. ఓ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ ఫొటోకు పోజిలిచ్చిన యశ్.. దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'టాక్సిక్' వాయిదాల గురించి మాట్లాడారు. ఆ సినిమా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కానుంది. మేం అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని విడుదలను ప్లాన్ చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం మేము తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలు, సాధారణంగా మన దేశంలో సినిమా విడుదల పద్ధతులకు పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇక్కడ సినిమాను ప్రకటించినప్పటినుంచే ప్రమోషన్స్, మార్కెటింగ్ మొదలుపెడతారు. కానీ, 'టాక్సిక్' విషయంలో మేము హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తున్నాం. మొదట సినిమాను మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాతే డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుకుంటాం. ప్రస్తుతం నేను సినిమా విడుదల ప్రణాళికల పనుల్లోనే ఉన్నాను. ఈ పద్ధతి కచ్చితంగా అభిమానులకు నచ్చకపోవచ్చని అన్నారు. మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా జూన్ 4కు వాయిదా వేశారు. తర్వాత ఈ తేదీకి కూడా రావడం లేదంటూ యశ్ పోస్ట్ పెట్టారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలోపెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయిందని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి రిలీజ్ చేయాలనే ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

## డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ

### రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత




నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్–పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి



వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల–తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

## అట్లీ-ప్రియ దంపతులకు కూతురు

మియూగా నామకరణం చేసినట్లు వెల్లడి



తమిళ దర్శకుడు అట్లీ కుటుంబంలో ఇటీవల ఆనందం రెట్టింపైంది. స్టార్ దర్శకుడు అట్లీ, ఆయన భార్య ప్రియ దంపతులకు ఇటీవల పండంటి ఆడబిడ్డ జన్మించింది. ఇప్పుడు తమ చిన్నారి కుమార్తెకు పెట్టిన ప్రత్యేకమైన పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. గత ఏప్రిల్‌లో జన్మించిన తమ కుమార్తెకు అట్లీ దంపతులు 'మియూ' అనే ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు. పాప పుట్టిన దాదాపు నెల రోజుల తర్వాత, ఆదివారం సోషల్ మీడియా ద్వారా ఈ పేరును అధికారికంగా వెల్లడించారు.

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కె.ఎల్.రావ్

- పట్టిసీమ 5ఏళ్ళలోనే 50వేల కోట్ల సంపద సృష్టించింది.
- కె.ఎల్. రావ్ వర్ధంతి వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి,మే18 భారతదేశ నీటిపారుదల చరిత్రను మార్చిన హీరాకుడ్, భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్. రావు అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. సోమవారం అమరావతి సచివాలయంలో పద్మభూషణ్ డాక్టర్. కె.ఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. డాక్టర్. కె.ఎల్ రావు సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయం అని అన్నారు.ఈ రోజు అందరం మాట్లాడుకుంటున్న నదుల అనుసంధానం గురించి, దేశంలో మొదటి సారిగా ప్రతిపాదించిన వ్యక్తి కె.ఎల్.రావు అని అన్నారు. అందుకే ఆయన మనకు ఒక స్ఫూర్తి అని మంత్రి నిమ్మల తెలిపారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, గంగా, మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంటి నదుల అనుసంధానంతోనే సాధ్యమౌతుందని ప్రగాఢంగా నమ్మిని వ్యక్తి కె.ఎల్ రావు అని అన్నారు.కె.ఎల్ రావు స్ఫూర్తిని నాడు వాజ్‌పేయ్, నేడు ప్రధాని మోధీ అందిపుచ్చుకున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టి సీమ నిర్మాణం ద్వారా గోదావరి నుండి కృష్ణాకు గోదావరి జలాలను తరలించి నదుల అనుసంధాన కార్యక్రమానికి భీజం వేశారని తెలిపారు. నాడు 1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, 5ఏళ్ళలోనే 50వేల కోట్ల ఆదాయం సృష్టించిందని స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా కె.ఎల్ రావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సుభిక్షం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# చెపాక్‌లో ఇషాన్ వీరంగం..

## ప్లే ఆఫ్స్‌లో సన్‌రైజర్స్, గుజరాత్..!

ప్లే ఆఫ్సులో రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంద డుగు వేసింది. కీలక మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్(జూఖ)పై విజయంతో ఐదుసార్లు ఛాంపియన్ ఆశలపై కమిన్స్ సేన నీళ్లు చల్లింది. సీఎస్కే నిర్దేశించిన 181 ఛేదనలో ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) అర్ధశతక భాగస్వామ్యంతో గెలుపు వైపు నడిపారు. క్లాసెన్ ఔటైనా.. ఇషాన్ 4, 6 తో తేలిక చేయగా సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) ముగించారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టు గుజరాత్ టైటాన్స్ సైతం నాకౌట్‌కు అర్హత సాధించింది.

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ బెర్తుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ మరింత చేరువైంది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను తక్కువకే కట్టడి చేసిన ఆరెంజ్ ఆర్మీ.. లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. ఓపెనర్లు విఫలమైనా.. మాజీ కెప్టెన్ ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) ఖతర్నాక్ ఆటతో చెన్నై నాకౌట్ ఆశలను ఆవిరి చేశారు. సొంతగడ్డపై ఆఖరి మ్యాచ్ కావడంతో విజయంకోసం సీఎస్కే గట్టిగానే పోరాడింది.



### ఇషాన్, క్లాసెన్ నిలబడగా..

ప్రత్యర్థిని180కే కట్టడి చేసిన సన్‌రైజర్స్ ఆరంభంలోనే ట్రావిస్ హెడ్(6) వికెట్ కోల్పోయింది. ఇంప్యాక్ట్ సబ్గా వచ్చిన హెడ్ ముకేశ్ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం అభిషేక్ శర్మ(26), ఇషాన్ కిషన్(70)లు రిస్క్ తీసుకోకుండా పవర్ ప్లేలో వికెట్ పడకుండా పరుగులు సాధించారు. కానీ, అకీల్ హొసేన్ పక్కా ప్లాన్‌తో అభిషేక్‌ను బోల్తా కొట్టించాడు. హొసేన్, నూర్ అహ్మద్ స్పిన్ దయాన్ని సమర్ధంగా ఎదుర్కొన్న హెన్రిచ్ క్లాసెన్(47) ఇచ్చిన సులువైన క్యాచ్‌ను స్పెన్సర్ వదిలేశాడు. 18 పరుగుల వద్ద బతికిపోయిన ఈ చిచ్చరపిడుదు వెంటనే 6, 4 తో రన్‌రేటును తగ్గించాడు. ఆచితూచి ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదిన ఈ జంట అర్ధ శతక భాగస్వామ్యంతో చెన్నై ని భయపెట్టింది. నూర్ ఓవర్లో క్లాసెన్‌ను శాంసన్ రెప్పపాటులో స్టంపౌట్ చేసి ఆశలు రేపాడు. అప్పటికి సన్‌రైజర్స్ విజయానికి 33 బంతుల్లో 50 రన్స్ కావాలి. నితీశ్ రెడ్డి(11) ఔటైనా ఇషాన్ తగ్గలేదు. ముకుల్ ఓవర్లో అతడి స్ట్రెయిట్ బౌండరీ, లెగ్ సైడ్ సిక్సర్‌తో సమీకరణం 12 బంతుల్లో 13గా మారింది. ఇషాన్ వెనుదిరిగినా.. సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) లాంఛనం ముగించగా.. సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. దాంతో, సొంత మైదానంలో విజయంతో ప్లే ఆఫ్స్ పోటీలో నిలవాలనుకున్న చెన్నై నిరాశలో కూరుకుపోయింది.

### బ్రెవిస్ మెరుపులతో..

చావోరేవో పోరులో దంచేయాలనుకున్న సీఎస్కేను కమిన్స్(3–28) దెబ్బతీశాడు. నిప్పులు చెరుగుతూ సీఎస్కే టాపార్డర్‌ను ప్యాటీ కూల్చగా.. మిడిలార్డర్‌ను షకీబ్ హుస్సేన్(2–34), ఇషాన్ ఇబ్బంది పెట్టాడు. మిడిల్ ఓవర్లలో డెవాల్డ్ బ్రెవిస్(44), కార్తిక్ శర్మ(32)లు రాణించగా.. శివం దూబే(26) మెరుపులతో చెన్నై 181 పరుగులు చేసింది.

# మరో మూడు బెర్తుల కోసం పోటీ తీవ్రం

2026 ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో మరో మూడు బెర్తుల కోసం పోటీ తీవ్రమైంది. ఆదివారం డబుల్ హెడర్ మ్యాచ్‌ల తర్వాత ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. దీంతో మరో మూడు స్థానాల కోసం లీగ్‌లో పోటీ పెరిగింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి దిల్లీ క్యాపిటల్స్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. అటు హ్యాట్రిక్ ఓటములతో రాజస్థాన్ తమ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. రాజస్థాన్‌పై నెగ్గిన దిల్లీ ప్రస్తుతానికి టెక్నికల్ పరంగా రేసులోనే ఉంది. దిల్లీ 12 పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టుకు లీగ్ స్టేజ్?లో మిగిలింది ఒకే ఒక్క మ్యాచ్ మాత్రమే. మే 24న కోల్?కతా నైట్‌రైడర్స్‌తో తలపడనుంది. ప్లేఆఫ్స్? రేసులో ఉండాలంటే దిల్లీ కచ్చితంగా ఈ మ్యాచ్?లో భారీ విజయం సాధించి తీరాల్సిందే! అప్పుడు ఆ జట్టు ఖాతాలో 14 పాయింట్లు ఉంటాయి. ఇక్కడి వరకు దిల్లీ ప్లేయర్ల చేతిలో పని. ఆ తర్వాత వాళ్ల చేతిలో ఏమీ లేదు. అదృష్టం కలిసొస్తే తప్పా దిల్లీని ప్లేఆఫ్స్?లో చూడలేము. మిగిలిన జట్ల ఫలితాలపైనే దిల్లీ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. అయితే గతంలో పలుమార్లు ఆయా జట్లు 14 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాయి. కానీ, ఈసారి పోటీ చూస్తుంటే మాత్రం అది దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. దిల్లీ రన్?రేట్? కూడా మైనస్?లో ఉండడం మరో పెద్ద దెబ్బ! సన్‌రైజర్స్, రాజస్థాన్, చెన్నై తమతమ తదుపరి మ్యాచ్?ల్లో ఓడితే దిల్లీకి ఛాన్స్ ఉంటుంది. అయితే ఇందులో సన్‌రైజర్స్- చెన్నై ఓ మ్యాచ్‌లో తలపడనున్నాయి. కచ్చితంగా ఈ మ్యాచ్?లో ఎవరో ఒకరు నెగ్గాల్సిందే. ఈ లెక్కన దిల్లీకి దాదాపు ఛాన్స్‌లు లేనట్లే! ఈ సీజన్ ప్రారంభంలో వరుసగా నాలుగు విజయాలు సాధించిన రాజస్థాన్ ఈజీగా ప్లేఆఫ్స్‌కు వెళుందనిపించింది. కానీ సెకండ్ హాఫ్‌లో ఆ జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో 5 గెలిస్తే, తర్వాత ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒకే విజయం నమోదు చేసింది. దీంతో ప్రస్తుతం ఆ జట్టు 12 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. అయినప్పటికీ రాజస్థాన్?కు ఇప్పటికీ ఛాన్స్? ఉంది. ఆ జట్టు ఇంకా రెండు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. అవీనూ లఖ్?నవూ (మే 19), ముంబయి ఇండియన్స్ (మే 24)ను ఢీ కొట్టాల్సి ఉంది. ఈ రెండింట్లోనూ నెగ్గితే 16 పాయింట్లతో ఉంటుంది. అప్పుడు రన్?రైట్ కీలకంగా మారుతుంది. అందుకే రాజస్థాన్ తమ ఆఖరి రెండు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో నెగ్గితేనే ముందడుగు వేస్తుంది! అయితే ఈ రెండింటిలో దిల్లీ కంటే రాజస్థాన్?కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, రాజస్థాన్ నిర్దేశించిన 194 పరుగుల లక్ష్యాన్ని దిల్లీ క్యాపిటల్స్ 19.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (56 పరుగులు), అభిషేక్ పొరెల్ (51 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. అక్షర్ పటేల్ (34 పరుగులు) ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేశ్ శర్మ చెరో 2, దాసున్ షనక 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 193 రన్స్ చేసింది. రియాన్ పరాగ్ (51 పరుగులు), ధ్రువ్ జురెల్ (53 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. వైభవ్ సూర్యవంశీ (46 పరుగులు) మెరిశాడు. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 4, లుంగి ఎంగ్డి, మాధవ్ తివారి చెరో 2 వికెట్లు పడగొట్టారు.



# మరో కొత్త టీం ఎంట్రీకి రంగం సిద్ధం..

పురుషుల ఐపీఎల్ టోర్నమెంట్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచి, అశేష అభిమాన గణాన్ని సంపాదించుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పుడు మహిళల క్రికెట్ వైపు అడుగులు వేస్తోంది. తమిళనాడు గ్లోబల్ టూరిజం సదస్సులో సిఎస్‌కె ప్రధాన కార్యనిర్వాహక అధికారి కాశీ విశ్వనాథన్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. పురుషుల క్రికెట్ తర్వాత ఫ్రాంచైజీ విస్తరణలో భాగంగా తాము మహిళల క్రికెట్‌కే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే డబ్ల్యూపీఎల్‌లో ఒక జట్టును సొంతం చేసుకోవడానికి ప్రణాళికలు రచిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మహిళల లీగ్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి ప్రముఖ ఐపీఎల్ జట్లు ఇప్పటికే తమ మహిళా జట్లను విజయవంతంగా నడుపుతున్నాయి. వీటికి తోడు యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ కూడా లీగ్‌లో భాగస్వాములుగా ఉన్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి చెన్నై సూపర్ కింగ్స్ కూడా చేరితే లీగ్ స్థాయి మరింత పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. చెన్నై జట్టుకు ఉన్న అపారమైన అభిమాన బలం (ఎల్లో ఆర్మీ) మహిళల లీగ్‌కు కూడా తోడైతే, మైదానాలు పసుపు రంగుతో కళకళలాడటం ఖాయం. మహిళల లీగ్‌లోకి ప్రవేశించడంపై కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. యాజమాన్యం ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని, అత్యంత సుస్థిరమైన, వ్యూహాత్మకమైన విధానంలోనే ముందుకు వెళ్తామని చెప్పారు. క్రీడారంగంలో దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆటగాళ్లకు అండగా నిలబడటం చెన్నై సంస్కృతి. అదే పద్ధతిని మహిళల క్రికెట్‌లోనూ కొనసాగిస్తామని పేర్కొన్నారు. క్రికెట్‌తో పాటు తమిళనాడులో గ్రాస్‌రూట్ స్థాయిలో చెస్, కుస్తీ వంటి ఇతర క్రీడలను కూడా సిఎస్‌కె ప్రోత్సహిస్తోందని, అందులో భాగంగానే మహిళా క్రీడాకారులకు పెద్దపీట వేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు.





## ధోని ఫ్యాన్స్‌కు మరోసారి నిరాశ



ఐపీఎల్ 2026లో భాగంగా మరో హై వోల్టేట్ మ్యాచ్ జరుగు తోంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబా ద్‌తో సీఎస్కే తలపడుతోంది. ఇక టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే సీఎస్కే అభిమానులకు ఈసారి కూడా నిరాశే మిగిలింది. ఎంఎస్ ధోనీ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని కెప్టెన్ రుతురాజ్ స్పష్టం చేశాడు. ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడం వల్లే ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని రుతురాజ్ తెలిపాడు. ఈ రోజు తాము గెలుస్తామని, తదుపరి మ్యాచ్‌కు ధోనీ కోలుకుని తిరిగి జట్టులోకి వస్తాడని ఆశిస్తున్నట్లు కెప్టెన్ పేర్కొన్నాడు. ఈ క్రమంలో ధోనీ టీ20 రిటైర్మెంట్‌కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అయితే చెన్నై చేపాక్ వేదికగా జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్?లో బరిలోకి దిగి సొంత అభిమానుల ముందు ధోనీ ఐపీఎల్?కు రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ధోనీ మాట్లాడిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. అందులో ధోనీ 'చెన్నైలోనే నా ఆఖరి టీ20 మ్యాచ్ ఉంటుంది' అని అన్నాడు. దీంతో అది నిజం కానుందని అంటున్నారు. 'పక్కా ప్లానింగ్?తోనే నా క్రికెట్ కెరీర్?ను ఉంటుంది. ఇంటర్నేషనల్ లెవెల్?లో నా చివరి మ్యాచ్ రాంచీలో ఆడాను. అలాగే ఆఖరి టీ20 మ్యాచ్?ను చెన్నైలోనే ఆడతాను కావొచ్చు. అది ఇప్పుడేనా లేదా ఐదేళ్ల తర్వాతనా? అనేది చెప్పలేను!'అని ధోనీ 2021లో సీఎస్కే ఫ్రాంచైజీ నిర్వహించిన ఈవెంట్?లో అన్నాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుంది.ఇదిలా ఉండగా, ధోనీకి సంబంధించిన ఒక కొత్త వీడియో సైతం నెట్టింట వైరల్?గా మారింది. అందులో ధోనీ ఎన్?ఎస్?జీ కమాండర్స్?తో మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఫుడ్ ప్లేట్ చేతిలో పట్టుకొని ఉన్న ధోనీ అందులో 'నేను ఫిట్?గా కనిపిస్తున్నానా?' అని ఎన్?ఎస్?జీ కమాండర్?ను నవ్వుతూ అడుగుతాడు. దీంతో తాను ఫిట్?గానే ఉన్నానని ఇలా ఫ్యాన్స్?కు చెప్పాడని, రిటైర్మెంట్?లాంటివి ఏమీ లేవని హింట్ ఇచ్చాడంటూ ఫ్యాన్స్? వాదిస్తున్నారు. ? అయితే సన్?రైజర్స్?తో సోమవారం చెన్నై వేదికగానే మ్యాచ్ ఉంది. ఈ సీజన్?లో సీఎస్కేకు ఇదే హోం గ్రౌండ్?లో లాస్ట్ మ్యాచ్. దీంతో ధోనీ గతంలో చెప్పిన రిటైర్మెంట్ టైమ్ ఇప్పుడే వచ్చేసిందా? అంటే నెటిజన్లు ఔను అనే అంటున్నారు. ప్రస్తుతం 44ఏళ్లు ఉన్న ధోనీ వచ్చే సీజన్?దాకా ఫిట్?నెస్ కాపాడుకోగలడా? అనేది కచ్చితంగా చెప్పలేం. ఇక ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి కూడా సడెన్?గా వీడ్కోలు చెప్పి అందర్నీ షాక్?కు గురి చేసిన తలా ఇప్పుడు ఐపీఎల్ నుంచి కూడా తప్పుకొని మరోసారి అభిమానులకు షాక్ ఇస్తాడా? అనేది వేచి చూడాలి!

## కోల్‌కతా మేనేజ్‌మెంట్‌పై బీసీసీఐ సీరియస్!



ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ కీలక ఘట్టాని కి చేరుకుంటున్న వేళ కోల్‌క తా నైట్‌రైడర్స్ జట్టు మేనేజ్ మెంట్‌ను ఒక సరికొత్త వివాదం చుట్టుముట్టింది. శనివారం గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గాయంతో తీవ్రంగా ఇబ్బంది పడినప్పటికీ, అతనితో బలవంతంగా మ్యాచ్‌ను కొనసాగించడం ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫ్రాంచైజీల గెలుపోటముల కంటే దేశీయ ఆటగాళ్ల ఫిట్‌నెస్, భద్రత ముఖ్యమని భావించే భారత క్రికెట్ నియంత్రణ మండలి, ఈ వ్యవహారాన్ని చాలా తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సమయంలో వరుణ్ చక్రవర్తి పాదానికి గాయమైంది. సాధారణంగా ఆటగాడికి గాయమైతే వెంటనే మైదానం వెలుపలికి పంపి ఫిజియో పర్యవేక్షణలో ఉంచాలి. కానీ కేకేఆర్ కెప్టెన్ మరియు మేనేజ్‌మెంట్ మాత్రం వరుణ్ చక్రవర్తితో అతని నాలుగు ఓవర్ల పూర్తి కోటాను వేయించింది. బంతిని విసిరిన ప్రతిసారీ, రనప్ సమయంలోనూ వరుణ్ తీవ్రమైన నొప్పితో నడవలేక ఇబ్బంది పడటం లైవ్ టెలికాస్ట్ వీడియోల్లో స్పష్టంగా కనిపించింది. సోషల్ మీడియాలో ఈ వీడియో క్లిప్స్ వైరల్‌గా మారడంతో, కేకేఆర్ జట్టు మేనేజ్‌మెంట్ కేవలం మ్యాచ్ గెలవడం కోసమే ఆటగాడి కెరీర్‌ను రిస్క్‌లో పడేసిందంటూ నెటిజన్లు, మాజీ క్రికెటర్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఉన్నతాధికారులు మరియు నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. వరుణ్ చక్రవర్తి బీసీసీఐ కేంద్ర కాంట్రాక్టు ( లో ఉన్న ఆటగాడు. బోర్డు నిబంధనల ప్రకారం.. కేంద్ర కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు ఐపీఎల్ సమయంలో ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేదా గాయాలు తలెత్తినా ఫ్రాంచైజీలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. గాయం తీవ్రతను దాచిపెట్టి లేదా నొప్పిని భరిస్తూ ఆటగాళ్లను మైదానంలోకి దించడం నిబంధనలకు విరుద్ధం. రాబోయే అంతర్జాతీయ సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని, ఆటగాళ్ల 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్'ను పర్యవేక్షించే బాధ్యత ఎన్‌సీఏ పరిధిలో ఉంటుంది. ఈ నేపథ్యంలో కేకేఆర్ ఫ్రాంచైజీ వరుణ్ చక్రవర్తి శారీరక ఫిట్‌నెస్‌ను నిర్లక్ష్యం చేయడంపై బోర్డు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు అంతర్గత సమాచారం.బీసీసీఐ జోక్యం చేసుకోవడం మరియు బోర్డు నుండి గట్టి హెచ్చరికలు రావడంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ మేనేజ్‌మెంట్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.